ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



వార్త న్యూస్ యాప్ డౌన్లోడ్ చేసుకోండి

DOWNLOAD

: fb.com/vaartha Digital



Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

07-11-2025,శుక్రవారం


# వందే మాతరానికి 150 ఏళ్లు

.బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7న అక్షయ నవమి రోజు ఈ గేయాన్ని రచించారు.

.వందేమాతరం" గీతం స్ఫూర్తిని కొత్త తరాలకు చేరవేయడమే ప్రధాన లక్ష్యం.

.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాతీయోద్యమ మహనీయులకు ఘన నివాళులర్పించారు.




**న్యూఢిల్లీ, నవంబర్ 07:**భారత స్వాతంత్ర్య సమరానికి ప్రేరణనిచ్చిన వందేమాతరం గేయం ఈ రోజు 150వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది. బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7న అక్షయ నవమి రోజు ఈ గేయాన్ని రచించారు. అప్పటి బ్రిటిష్ దోపిడీ పాలనలో ఉన్న భారతదేశ ప్రజలలో జాతీయ భావం రగిలించేందుకు, దేశమాతను స్తుతిస్తూ ఆయన రాసిన ఈ గేయం స్వాతంత్ర్య యోధులలో అగ్ని రగిలించింది. ఈ పాటలో భారతదేశాన్ని తల్లిగా భావించి ఆమెకు నమస్కరించడం ద్వారా, దేశభక్తి అనే పవిత్రమైన భావనకు ఒక అద్భుత రూపం ఇచ్చారు. వందేమాతరం"అక్షరాలా ప్రతి భారతీయుని హృదయాన్ని తాకే గీతంగా మారింది. ఈ గేయం తరువాత ఆనందమఠం"అనే నవలలో భాగంగా ప్రచురించబడింది. అక్కడి నుంచి ఇది స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రతీకగామారి, ప్రతి ప్రదర్శనలో, ఉద్యమంలో జైకారంగా మారింది. బిపిన్ చంద్ర పాల్, అరవిందఘోష్, లాలా లజపతిరాయ్ వంటి నేతలు దీన్ని తమ పోరాట నినాదంగా ఉపయోగించారు. వందేమాతరం" అనే రెండు పదాలు బ్రిటిష్ ప్రభుత్వాన్ని కుదిపేశాయి. 1905లో బెంగాల్ విభజన సమయంలో, ఈ గేయం ప్రజల్లో అసమాన ఐక్యతను తీసుకువచ్చి, స్వాతంత్ర్య జ్యోతిని మరింత దివ్యంగా వెలిగించింది. ఇది కేవలం గేయం మాత్రమే కాకుండా–దేశ ఆత్మ, స్వాభిమానానికి ప్రతీకగా నిలిచింది. ఈరోజు ఈ గేయం 150 ఏళ్ల పండుగ సందర్భంగా, భారత ప్రభుత్వం సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా ఉత్సవాలను నిర్వహించనుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగే ప్రధాన కార్యక్రమంలో పాల్గొననున్నారు. వందేమాతరం గేయానికి సంబంధించిన చరిత్ర, దాని ఆవిర్భావం, ప్రభావం గురించి ప్రదర్శనలు, సంగీత నృత్య కార్యక్రమాలు, విద్యాసంస్థల్లో చర్చా వేదికలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలతో భారతీయులలో మళ్లీ ఒకసారి దేశభక్తి భావం మేల్కొని, వందేమాతరం" గీతం స్ఫూర్తిని కొత్త తరాలకు చేరవేయడమే ప్రధాన లక్ష్యం. మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ రణ నినాదంలా నిలిచింది వందేమాతరం.



# శ్రీచరణికి రూ. 2.5 కోట్లు, గ్రూప్1 ఉద్యోగం ఇచ్చిన ఏపీ సర్కార్

**విజయవాడ, నవంబర్07:**మహిళల వన్డే ప్రపంచకప్ 2025) విజేత, తెలుగు తేజం నల్లపురెడ్డి శ్రీ చరణికి ఏపీ సర్కార్ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చింది. గ్రూప్1 ఉద్యోగంతో పాటు రూ.2.5 కోట్లు క్యాష్ ప్రైజ్ ప్రకటించింది. కడపలో నివాస స్థలం కూడా ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ వివరాలను సీఎం చంద్రబాబు నాయుడితో సమావేశం అనంతరం శ్రీచరణి మీడియాకు వెల్లడించింది. అలాగే మంత్రి లోకేశ్ కూడా ఈ విషయమై ఎక్స్ వేదికగా ప్రత్యేకంగా పోస్టు పెట్టారు. "శ్రీచరణి అచంచల అంకితభావం ఆంధ్రప్రదేశ్‌ను గర్వపడేలా చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆమె అద్భుతమైన విజయాన్ని గ్రూప్1 ప్రభుత్వ ఉద్యోగం, రూ.2.5 కోట్ల నగదు బహుమతి, కడపలో నివాస స్థలంతో సత్కరిస్తుందని ప్రకటించడానికి సంతోషంగా ఉంది" అంటూ మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. అంతకుముందు శ్రీ చరణికి ఏపీ సర్కార్ ఘన స్వాగతం పలికింది. స్వరాష్టానికి చేరుకున్న శ్రీ చరణికి శుక్రవారం గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు అనిత, సంధ్యారాణి, సవితతో పాటు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), ఏసీఏ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. నారా లోకేష్ పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు విమానాశ్రయం నుంచి టీమిండియా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్‌తో కలిసి శ్రీచరణి >>3

# ఉల్లి రైతులకు హెక్టారుకు 50,000 ఆర్థిక సాయం



**విజయవాడ, నవంబర్07:**ఉల్లి పంటకు సరైన ధరలు రాక నష్టపోయిన రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుంది. ఈ మేరకు హెక్టారుకు 50,000 చొప్పున సాయం అందిస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారు. 20,913 మంది రైతులకు 104.57కోట్ల సాయంమొత్తం కర్నూలు కడప జిల్లాల్లో 20,913 మంది ఉల్లి రైతులు ఈ సహాయానికి అర్హులని తెలిపారు. ఈ పథకం కింద ప్రభుత్వం 104.57 కోట్లు విడుదల చేయనుంది. రైతులు ఎదుర్కొన్న నష్టాన్ని తగ్గించడమే ఈ చర్య ఉద్దేశమని మంత్రి వివరించారు. ధరలు పడిపోయినప్పుడు కూడా మద్దతు ఉల్లి ధరలు తగ్గిన సమయంలో ప్రభుత్వం క్వింటాలుకు 1,200 చొప్పున రూ.18 కోట్ల విలువైన ఉల్లిని కొనుగోలు చేసిందని అచ్చెన్నాయుడుగుర్తుచేశారు. ఇప్పటికే రైతులకు10కోట్లు విడుదలచేయగా, మరో 8 కోట్లు త్వరలో చెల్లించనున్నట్లు తెలిపారు. ఉల్లి ధరల పతనం వల్ల నష్టపోయిన రైతులు ఇబ్బంది పడకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో పంటల ధరలను స్థిరంగా ఉంచేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన చెప్పారు.

# బిహార్ ఎన్నికల్లో భారీ ఓటింగ్ - మార్పు సంకేతమా?




**బిహార్, నవంబర్ 07:**బిహార్ తొలి దశ ఎన్నికల్లో ఈసారి ఓటింగ్ శాతం చరిత్ర సృష్టించింది. 20 ఏళ్లలో తొలిసారి 64.66 ఓటింగ్ నమోదైంది. ఈ సంఖ్య రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. ప్రజాస్వామ్యంలో అధిక ఓటింగ్ అంటే మార్పు కోరిక అని రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ అభిప్రాయపడ్డారు. ప్రజల్లో అసహనం, ఆగ్రహం పెరిగితే వారు బలంగా పోలింగ్ బూత్‌లకు వెళ్తారు, అని ఆయన తెలిపారు. గత ఎన్నికలతో పోలిస్తే ఓటింగ్ పెరుగుదల 1998లో మధ్యప్రదేశ్ ఎన్నికల్లో 64 ఓటింగ్ నమోదు కాగా, ఆ తర్వాత అధికార మార్పు జరిగింది. 2000లో బిహార్ ఎన్నికల్లో62 ఓటింగ్‌తో అదే రిపీట్ అయ్యింది. ఇప్పుడు మళ్లీ అదే ట్రెండ్ కనబడుతుందా అనే ప్రశ్న అందరిలో ఉత్కంఠ రేపుతోంది. రాజకీయ పార్టీలు ఆందోళనలో భారీ ఓటింగ్ నేపథ్యంలో అధికారపక్షం కొంత భయాందోళనలోకి వెళ్లగా, ప్రతిపక్షం మాత్రం ఉత్సాహంగా ఉంది. అధిక ఓటింగ్ అంటే ప్రజల్లో మార్పు కోరిక అనే భావనతో ప్రతిపక్ష నేతలు తమ విజయంపై నమ్మకంగా ఉన్నారు. మొదటి దశ ఓటింగ్ శాతం చూసి రెండవ, మూడవ దశల్లో పోలింగ్ రేటు ఎలా ఉండబోతుందో అన్నదానిపై రాజకీయ విశ్లేషకులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇది మొత్తం ఎన్నికల ఫలితాలపై కీలక ప్రభావం చూపవచ్చని అంచనా వేస్తున్నారు. తొలి విడత వివరాలు, తదుపరి పోలింగ్ బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉండగా, రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. తొలి విడతలో భాగంగా గురువారం 121 స్థానాలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 2020 ఎన్నికల్లో 57.29 శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి తొలి విడతలోనే ఆ రికార్డు బద్దలైంది. మిగిలిన 122 స్థానాలకు రెండో విడత పోలింగ్ మంగళవారం జరగనుంది. ఈ ఎన్నికల్లో ప్రధానంగా ఎన్డీఏ, ఇండియా కూటముల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఊహించని రీతిలో పెరిగిన ఈ ఓటింగ్ శాతం ఇప్పుడు అన్ని పార్టీల్లోనూ ఉత్కంఠ రేపుతోంది.

# అయ్యప్ప భక్తులకు శుభవార్త .60 స్పెషల్ రైళ్లు



**హైదరాబాద్, నవంబర్07:**శబరిమల యాత్ర సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే పెద్ద నిర్ణయం తీసుకుంది. యాత్రికుల రద్దీ పెరగనున్న నేపథ్యంలో జనవరి వరకు మొత్తం 60 ప్రత్యేక రైళ్లు నడపాలని రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ రైళ్లు ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల నుండి కేరళలోని శబరిమల సమీప ప్రాంతాలకు అందుబాటులో ఉంటాయి. రిజర్వేషన్ ప్రారంభం–నేటి నుంచే టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చుఈప్రత్యేక రైళ్లకు సంబంధించిన టికెట్ రిజర్వేషన్ నేటి నుంచే ప్రారంభమైంది. భక్తులు తమప్రయాణవివరాలను రైల్వే అధికారిక వెబ్‌సైట్ లేదా రైల్వే విచారణ కేంద్రాల ద్వారా తెలుసుకోవచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే కాలం కావున ముందుగానే రిజర్వేషన్ చేసుకోవాలని అధికారులు సూచించారు. ప్రధాన మార్గాలు మరియు స్టేషన్లు హైదరాబాదు ప్రాంతం నుండి కొల్లాం వరకు ఈ రైళ్లు నడపబడతాయి. కొల్లాం స్టేషన్ శబరిమలకు అత్యంత సమీపంలో ఉన్న ప్రధాన స్టేషన్లలో ఒకటి. ఈ రైళ్లు నవంబర్ చివరి వారం నుండి జనవరి రెండవ వారం వరకు అంటే మండల పూజా, మకరజ్యోతి పర్వదినాల వరకు కొనసాగుతాయి. ప్రయాణికుల సౌకర్యార్థం >>2

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన అధికారి



**కొమ్రంభీం, నవంబర్07:**రైస్ మిల్ యజమాని వద్ద జిల్లా పౌర సరఫరాల శాఖ డిఎం రూ.75 వేల లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయాడు. నడి రోడ్డుపై లంచం తీసుకుంటుండా ఏసీబీ అధికారులు రావడంతో. గమనించిన పౌరసరపరాల అధికారి అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ సంఘటన కొమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని గోదాము నుండి ఆసిఫాబాద్‌లోని పౌర సరఫరాల గోదాముకు తరలించడానికి అనుమతి ఇవ్వడానికి రూ.75,000 లంచం తీసుకుంటున్న పౌర సరఫరాల అధికారిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు పట్టుకున్నారు. ఆసిఫాబాద్ జిల్లా పౌర సరఫరాల కార్యాలయ మేనేజర్ గురుబెల్లి వెంకటనర్సింహారావు, పీఏ (పొరుగు సేవల ఉద్యోగి) కొత్తగొల్ల మణికాంత్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా ఏసిబి డిఎస్పి మధు తెలిపిన వివరాల ప్రకారం. బాధితుడు నుండి ఇప్పటికే 16 లారీలకు సంబంధించిన డబ్బులు పౌరసరఫరాల శాఖ అధికారులు తీసుకున్నట్లు డి.ఎస్.పి వెల్లడించారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం అడిగినట్లయితే అవినీతి నిరోధక శాఖకు తెలియజేయాలని ఏసీబీ ప్రజలకు సూచించింది. అవినీతి నిరోధక శాఖ కార్యాలయం టోల్ ఫ్రీ నెంబర్ 1064కు ఫోన్‌చేసి సమాచారం అందించవచ్చునని తెలిపింది. పౌరసరఫరాల శాఖ అధికారుల వేధింపులు తట్టుకోలేక అంతేకాకుండా సామాజిక మాధ్యమాలైన వాట్సాప్ (9440446106), ఫేస్‌బుక్‌ఎక్స్, వెబ్‌సైట్ ద్వారా కూడా ఏసీబీ అధికారులకు సమాచారం అందించవచ్చునని తెలిపింది. ఫిర్యాదుదారులు లేదా బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చింది. పౌరసరఫరాల శాఖ అధికారుల వేధింపులు తట్టుకోలేకనే ఏసీబీని ఆశ్రయించినట్లు బాధితుడు సందీప్ తెలిపారు. వాసవి మాడ్రన్ రైస్ మిల్ నుడుపుతున్న సందీప్ రభి సీజన్‌లో వడ్లు పట్టకుండా ట్రక్ షీట్ ఇవ్వాలని అధికారులు కోరడంతో నిరాకరించాడు. దీంతోఅధికారులు అతనిపై 6కేసు నమోదుచేశారనితెలిపాడు.

# సచివాలయాల పేర్ల మార్పు - ప్రజలే నిర్ణేతలు!

**విజయవాడ, నవంబర్07:**ఆంధ్రప్రదేశ్ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ప్రకారం, గ్రామ మరియు వార్డు సచివాలయాల పేర్ల మార్పు పూర్తిగా ప్రజల కోరిక మేరకే జరుగుతోందని తెలిపారు. ప్రజల సూచనల ఆధారంగా అందరికీ ఆమోదయోగ్యమైన పేర్లను నిర్ణయించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వ్యవస్థను మరింత పారదర్శకంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. మంత్రి వివరించగా, రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ప్రజలకు దగ్గరగా ఉండేలా మూల నిర్మాణం నుండి మార్పులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని చెప్పారు. ఈ మార్పులతో సేవల పంపిణీ వేగం పెరగడం, ప్రజలకు తక్షణ సేవల లభ్యత ప్రధాన లక్ష్యమని తెలిపారు. సచివాలయ వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు మంత్రి తెలిపారు సచివాలయ వ్యవస్థలో సీఎం చంద్రబాబు నాయుడు సమగ్ర మార్పులు తీసుకువస్తున్నారని. కొత్త విధానం ద్వారా ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేసే వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కాలంలో సచివాలయ ఉద్యోగులకు సరైనగుర్తింపు, వేతనం ఇవ్వలేదని ఆయన విమర్శించారు. జూనియర్ అసిస్టెంట్ స్థాయి >>2




# గోదావరిఖనిలో ఒకే రాత్రిలో 46 ఆలయాల కూల్చివేత ?



**గోదావరిఖని, నవంబర్07:**గోదావరిఖనిలో ఒక రాత్రిలోనే ఆలయాల కూల్చివేత ఉద్రిక్తతకు దారి తీసింది. పెద్దపల్లి జిల్లారామగుండం మున్సిపాలిటీ పరిధిలో గోదావరిఖని నుంచి ఎన్టీపీసీ వరకు రహదారి వెంటఉన్న దారిమైసమ్మ ఆలయాలను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేయడం స్థానికులను తీవ్రంగా కలచివేసింది. మొత్తం 46 ఆలయాలు ఒకే రాత్రిలో కూల్చి వేయబడ్డాయి. పాతకాలం నుండి ప్రజల భక్తి కేంద్రాలుగా ఉన్న ఈ దారిమైసమ్మ ఆలయాలు రహదారి పక్కన ప్రజలు ప్రతిష్ఠించినవి. ప్రమాదాలు జరగకుండా కాపాడుతుందనే నమ్మకంతో ప్రజలు ఈ ఆలయాలను నిర్మించారు. అయితే ఇప్పుడు ఈ ఆలయాల కూల్చివేత ప్రజల ఆవేదనకు కారణమైంది. ఉదయం లేచి చూసేసరికి మైసమ్మ విగ్రహాలు కనిపించకపోవడంతో స్థానికులు షాక్‌కు గురయ్యారు. రాత్రివేళల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఈ చర్య చేపట్టారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ ఘటనపై స్థానికులు >>2




# 100 బిలియన్ డాలర్ల కంపెనీగా ఎస్ బిఐ

**న్యూఢిల్లీ, నవంబర్ 07:**భారత ఆర్థిక రంగంలో మరో చారిత్రాత్మక ఘనత నమోదైంది. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్కెట్ విలువలో 100 బిలియన్ డాలర్ల, అంటే సుమారు రూ.8.8 లక్షల కోట్ల మైలురాయిని చేరుకుంది. ఈ గణాంకాలతో దేశంలో ఈ స్థాయికి చేరుకున్న ఆరో కంపెనీగా, అలాగే తొలి పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్‌గా చరిత్ర సృష్టించింది. గత కొన్ని నెలలుగా బ్యాంకింగ్ రంగం బలంగా ముందుకు సాగుతుండగా, షేర్లు నిరంతరంగా వృద్ధి సాధిస్తున్నాయి. నిన్న స్టాక్ మార్కెట్‌లో షేర్ ధర జీవితకాల గరిష్ఠం అయిన రూ.971.15కు చేరుకోవడంతో ఈ రికార్డు సాధ్యమైంది. దీంతో మార్కెట్ క్యాపిటలైజేషన్ 100 బిలియన్ డాలర్లకు పైగా నమోదైంది. ఈ ఘనత సాధించిన కంపెనీల జాబితాలో ఇప్పటివరకు రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, టీసీఎస్ బ్యాంక్ ఉన్నాయి. ఇప్పుడు వాటి సరసన చేరింది. ముఖ్యంగా ప్రభుత్వ రంగానికి చెందిన సంస్థ ఒకటి ప్రైవేట్ దిగ్గజాల సరసన నిలవడం విశేషం. బ్యాంకింగ్ రంగంలో లాభదాయకత పెరగడం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపన నుంచి ఇప్పటివరకు ఎన్నో ఆర్థిక సవాళ్లు ఎదుర్కొంది. కానీ ప్రతి సారి తన సామర్థ్యాన్ని నిరూపించుకుని ముందుకు సాగింది. గ్రామీణ ప్రాంతాల నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు సేవలు విస్తరించడం, నూతన బ్యాంకింగ్ టెక్నాలజీని స్వీకరించడం, డిజిటల్ లావాదేవీలలో ముందంజలో ఉండడం వంటి అంశాలు ఈ వృద్ధికి కారణమయ్యాయి. నిపుణుల ప్రకారం, భారత ఆర్థిక వ్యవస్థ బలపడటంతో పాటు, బ్యాంకింగ్ రంగంలో లాభదాయకత పెరగడం షేర్ ధరలను ప్రోత్సహించిందని చెబుతున్నారు. అంతేకాకుండా, రుణాల వృద్ధి, విశితిలు తగ్గడం, వడ్డీ ఆదాయం పెరగడం వంటి అంశాలు కూడా మార్కెట్ విలువను పెంచాయి. ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీనియర్ అనాలిస్ట్ ఆనంద్ దామా ప్రకారం, ఎస్బీఐ మార్జిన్లు స్థిరంగా ఉంటాయి. క్యూ2 ఫలితాలు మంచిగా ఉండటంతో లాభ అంచనాలను 35 శాతానికి పెంచుతున్నట్లు తెలిపారు. 1.01.1 శాతం, 1516 శాతం ఆశిస్తున్నట్లు చెప్పారు. బై రేటింగ్ ఇస్తూ, టార్గెట్ ధరను రూ.1,100కి పెంచారు. యాక్సిస్ సెక్యూరిటీస్ ప్రకారం, దేశంలోని పెద్ద బ్యాంకుల్లో ఎస్బీఐ బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చింది. మేనేజ్‌మెంట్ డిపాజిట్లు పెంచడం, ధరలు నియంత్రించడం, టెక్నాలజీ ఉపయోగించి ఖర్చులు తగ్గించడం వల్ల బ్యాంకు బలంగా ఉంటుంది. ఈ నేపథ్యంలోనే బై రేటింగ్ ఇచ్చింది. టార్గెట్ ధరను రూ. 1,135కు పెంచింది. మోతీలాల్ ఓస్వాల్ కూడా ఎస్బీఐ స్టాక్ కు బై రేటింగ్ ఇచ్చింది. టార్గెట్ ధరను రూ.1,075కి పెంచింది.

## సచివాలయాల పేర్ల మార్పు - ప్రజలే నిర్ణేతలు!

>> స్థాయి పే స్కేల్ కూడా ఇవ్వకుండా వారి జీవితాలతో ఆడుకున్నారు” అని మాజీ ప్రభుత్వంపై మంత్రి తీవ్రంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రభుత్వం అయితే ఉద్యోగుల శ్రేయస్సు,ప్రజా సేవా ప్రమాణాల పెంపు వైపు దృష్టి సారించిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ వేగంగా సాగుతోంది.ప్రజల అభిప్రాయాలు సేకరించడానికి గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటుచేసి,వాటి నివేదికల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు సమాచారం.ప్రజా పాలనలో పారదర్శకత–కొత్త దిశప్రభుత్వం ఈ మార్పులను కేవలం పేర్ల పరిమితిలోనే కాకుండా,పనితీరు,జవాబుదారీతనం వంటి అంశాలలో కూడా చేపట్టనుంది.కొత్త వ్యవస్థ ద్వారా పౌర సేవలను సాంకేతిక ఆధారంగా మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వం ప్రణాళిక వేసింది.ఈ చర్యలతో సచివాలయ వ్యవస్థ మరోమారు ప్రజలకు చేరువయ్యే ప్రభుత్వ యంత్రాంగంగా అవతరిస్తుందని అధికారులు పేర్కొన్నారు.

## అయ్యప్ప భక్తులకు శుభవార్త .60 స్పెషల్ రైళ్లు

>> ఈ రైళ్లుకింది ముఖ్యస్టేషన్లలో ఆగుతాయి:తెలంగాణలో: కాజీపేట,వరంగల్ ఆంధ్రప్రదేశ్‌లో: విజయవాడ,గూడూరు,ఒంగోలు,నెల్లూరు,రేణిగుంట,కడప:శబరిమల సీజన్‌లో భారీగా యాత్రికులు ప్రయాణించే అవకాశం ఉండటంతో,రైల్వేఅధికారులు ముందుగానే టిక్కెట్లుబుక్ చేసుకోవడం,సమయ పటికను పరిశీలించడం,మరియు ప్రయాణ నియమాలు పాటించడం సూచించారు.రైళ్ల సమయాలు,నంబర్లు,మరియు ప్రయాణ తేదీలకు సంబంధించిన పూర్తి వివరాలు దక్షిణ మధ్య రైల్వే అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

## గోదావరిఖనిలో ఒకే రాత్రిలో 46 ఆలయాల కూల్చివేత ?

>> తీవ్రంగా స్పందిస్తున్నారు. దారిమైసమ్మను కూల్చివేయడం ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అవమానమని మండిపడుతున్నారు.మరోవైపు బీజేపీ, విశ్వహిందూ పరిషత్ వంటి హిందూ సంస్థలు నిరసన కార్యక్రమాలు నిర్వహించాయి. ఆలయాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయాలని కూడా కొందరు కోరారు.కాగా,మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ ప్రకారం రహదారి విస్తరణలో భాగంగా రోడ్డు సేఫ్టీ కమిటీ సూచనలతో ఆలయాలు తొలగించామని తెలిపారు.ప్రమాదాలను నివారించడమే లక్ష్యమని పేర్కొన్నారు. అయితే ప్రజల భక్తి,మత భావాలను దెబ్బతీసే ఈ చర్యపై చర్చలు, విమర్శలు కొనసాగుతున్నాయి.

## అమరావతి ఓఆర్ఆర్‌లో మొదలైన భూసేకరణ



**అమరావతి,నవంబర్07:**రాజధాని అమరావతికి తలమానికంగా నిలవనున్న ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నిర్మాణంలో అత్యంత కీలకమైన ముందడుగు పడింది.ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను జాతీయరహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అధికారికంగా ప్రారంభించింది.ఇందులో భాగంగా తొలిదశలో పల్నాడు జిల్లాకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ (3ఏ) విడుదలైంది.త్వరలోనే దీనిని పత్రికల్లో ప్రకటించి,ప్రజల అభ్యంతరాలను స్వీకరించనున్నారు.పల్నాడులో భూసేకరణ వివరాలు పల్నాడు జిల్లాలోని రెండు మండలాల పరిధిలో 17.230 కిలోమీటర్ల పొడవున భూమిని సేకరించనున్నట్లు ఎన్‌హెచ్ఏఐ గెజిట్‌లో స్పష్టం చేసింది. ఓఆర్ఆర్ పరిధిలోకి వచ్చే భూముల సర్వే నంబర్లు,యజమానుల వివరాలను ఇందులో పొందుపరిచారు.ఈ నోటిఫికేషన్‌పై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, 21 రోజుల్లోగా భూ సేకరణ అధికారికి తెలియజేయాలని సూచించారు.అమరావతి మండలం: దిడుగు ,నెమలికల్లు గ్రామాల పరిధిలో 565.87 ఎకరాలు.పెదకూరపాడు మండలం:ఏడుగ్రామాల పరిధిలో 607.48ఎకరాలు.ఈ రెండు మండలాల్లో కలిపి మొత్తం 990 మంది రైతుల నుంచి భూములను తీసుకోనున్నారు.ఇందులో పట్టా, ప్రభుత్వ,అసైన్డ్,ఈనాం భూములు ఉన్నాయి. గుంటూరు,కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాల పరిస్థితి అమరాతి ఓఆర్ఆర్నిర్మాణంలోగుంటూరు,కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాలు అత్యంతకీలకం కానున్నాయి.ఓఆర్ ఆర్ఎక్కువగా ఈజిల్లాల నుంచే వెళ్లనుంది:గుంటూరు జిల్లా:అత్యధికంగా 11 మండలాల్లోని 40 గ్రామాల మీదుగా 67.650 కిలోమీటర్ల మేర భూసేకరణ జరగాల్సి ఉంది.దీనికిసంబంధించిన గెజిట్ వారం పదిరోజుల్లో విడుదలయ్యేఅవకాశం ఉంది.కృష్ణా జిల్లా: 5 మండలాల్లో 35.140 కిలోమీటర్ల మేర భూమిని సేకరించాలి.ఎన్టీఆర్ జిల్లా:4 మండలాల పరిధిలో51.120 కిలో మీటర్ల మేర భూమిని సేకరించాల్సి ఉంది.ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ నెలాఖరులోగా ఐదు జిల్లాలకు సంబంధించిన గెజిట్ ప్రకటనలు పూర్తి చేస్తామని ఎన్‌హెచ్ఏఐ ధీమావ్యక్తంచేస్తున్నాయి.

## జగదీశ్, సంజయ్ నేడు స్పీకర్ విచారణకు హాజరు



**హైదరాబాద్,నవంబర్07:**తెలంగాణలో తాజాగా ఎమ్మెల్యేల ఫిరాయింపుల పై స్పీకర్‌దిశా నిర్దేశంలో మలిదశ విచారణ ప్రారంభమైంది.ఈ విచారణలో పలుకీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి.ఇవాళ స్పీకర్ ప్రసాద్ సమక్షంలో, పోచారం శ్రీనివాసరెడ్డి తరఫున న్యాయవాది జగదీశ్‌రెడ్డి హాజరుకానున్నారు.అరెకపూడి గాంధీ తరఫు లాయర్లు కల్వకుంట్ల సంజయ్‌ను ప్రశ్నించనున్నారు.నిన్న స్పీకర్ సమక్షంలో జగిత్యాల సంజయ్‌పై ఫిర్యాదు చేసిన జగదీశ్ రెడ్డిని,వెంకట్రావ్‌పై ఫిర్యాదు చేసిన వివేకానందను ఆధారాలకు సంబంధించి లాయర్లు క్రాస్ ఎగ్జామిన్ చేశారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం.. పైలట్‌దే తప్పని చెప్పలేం



**పూణే,నవంబర్06:**అహ్మదాబాద్‌లో 260 మంది ప్రాణాలను బలిగొన్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాద ఘటనలో పైలట్‌ఇన్‌కమాండ్‌ను నిందించలేమని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.ఈ ఘటనకు సంబంధించి పైలట్ తండ్రి దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం,కేంద్ర ప్రభుత్వం మరియు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) లకు నోటీసులు జారీ చేసింది.పిటిషన్,ఏఏఐబీ ప్రాథమిక నివేదికఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానానికి పైలట్‌ఇన్‌కమాండ్‌గా పనిచేసిన సుమీత్ సబర్వాల్ ఈ ప్రమాదంలో మరణించారు.ఆయన తండ్రి పుష్కరాజ్ సబర్వాల్,ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ (ఎఫ్ఐపీ) ఈ ఘటనపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు.విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో (ఏఏఐబీ) ఈ ఏడాది జులైలో విడుదల చేసిన ప్రాథమిక నివేదికను వారు తమ పిటిషన్‌లో సవాల్ చేశారు.ఏఏఐబీ నివేదిక ప్రకారం, విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే రెండు ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయింది. రెండు ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఒకదాని తర్వాత ఒకటి వేగంగా “కటాఫ్” పొజిషన్‌లోకి వెళ్లాయని పేర్కొంది. సుమారు 10 సెకన్ల తర్వాత స్విచ్‌లను తిరిగి ఆన్ చేసినప్పటికీ, ఇంజిన్లు ఆగిపోయి (ఫ్లేమ్డ్ అవుట్) విమానం కుప్పకూలిందని నివేదికలో వివరించింది.సుప్రీంకోర్టు ఆదేశాలు ఏఏఐబీ ప్రాథమిక నివేదికతో విభేదిస్తూ పైలట్ తండ్రి మరియు పైలట్ల సంఘం దాఖలు చేసిన పిటిషన్లను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, పైలట్‌ను నిందించలేమని వ్యాఖ్యానిస్తూ కేంద్రం,డీజీసీఏల నుంచి వివరణ కోరింది.ఈ కేసులో తదుపరి విచారణ జరగనుంది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో హై టెన్షన్

**హైదరాబాద్,నవంబర్07:**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ హైదరాబాద్‌లో రాజకీయ వేడి పెరిగింది. బీఆర్ఎస్ కీలకనేతల ఇళ్లలో అధికారులు సోదాలు నిర్వహించడంతో ఉద్రిక్తత నెలకొంది.మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి మోతీనగర్‌లోని నివాసంలో ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు శుక్రవారం సోదాలు చేశారు.ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై సమాచారం అందడంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది.ఇకమరోవైపు ఎమ్మెల్సీ రవీందర్‌రావు ఇంట్లోనూ పోలీసులు సోదాలు నిర్వహించారు.కూకట్‌పల్లిలోని బీఎస్పీ కాలనీలో ఉన్న ఆయన నివాసంలో పోలీసులు తనిఖీలు జరపడంతో రవీందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల కోడ్ అమలులో లేని ప్రాంతంలో ఇలా తనిఖీలు చేయడంపై ఆయన తీవ్ర అభ్యంతరం తెలిపారు.ఈ పరిణామాలతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక చుట్టూ రాజకీయ వాతావరణం మరింత ఉద్రిక్తంగా మారింది.బీఆర్ఎస్ నేతలు దీనిపై స్పందిస్తారన్న దానిపై అందరి దృష్టి నిలిచింది.

# వందేమాతరం ఒక మంత్రం: ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ,నవంబర్07:**భారత జాతీయ గీతం వందేమాతరం”150వ వార్షికోత్సవ వేడుకలను ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన వందేమాతరం స్మారకనాణెం,పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించారు.వందేమాతరం కేవలం ఒక పదం కాదని,అది తరతరాలుగా భారతీయులలో స్ఫూర్తి నింపే మంత్రమని ప్రధాని అన్నారు.ఈ గీతం మన దేశ ఆత్మవిశ్వాసాన్ని పెంచి,మన చరిత్రతో మనల్ని అనుసంధానిస్తుందని పేర్కొన్నారు. మాతృభూమికోసం ప్రాణాలు అర్పించిన వీరులకు ఆయననివాళులర్పించారు.కేంద్ర సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ,వందేమాతరం స్వాతంత్ర్య సమరయోధుల చివరి నినాదమైందని, అది భారతీయులను ఏకం చేసే శక్తి అని అన్నారు.బంకించంద్ర ఛటర్జీ రచించిన ప్రజలు తమ గళంతో వందేమాతరం పాడిపంపేందుకు డిజిటల్‌పోర్టల్‌ను ప్రారంభించారు. ఈవేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా పాఠశాలలు,కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో సామూహికంగా వందేమాతరం ఆలపించారు. 1875 నవంబర్ 7న బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం మొదటగా ఆయన రచించిన“ఆనందమఠం” నవలలో భాగమైంది.ఈ గీతం స్వదేశీ ఉద్యమానికి నినాదంగా మారి జాతీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచింది.2026 నవంబర్ 7వరకు ఈ ఉత్సవాలు కొనసాగనున్నాయి.చారిత్రక నేపథ్యం,ఇతర ప్రముఖులు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ,వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించడానికి భారతీయులందరినీ ఏకంచేయగల శక్తి వందేమాతరానికి ఉందని అన్నారు.1875 నవంబర్ 7న బంకించంద్ర ఛటర్జీ ఈ గీతాన్ని రచించారు.ఆయన రాసిన ప్రఖ్యాత నవల ఆనందమఠంలో భాగంగా ఈగీతం తొలిసారిగా బంగదర్శన్ అనేపత్రికలోప్రచురితమైంది. ఈగీతం స్వదేశీ ఉద్యమానికి ప్రధాన నినాదంగా మారి,జాతీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచింది.ఈ ఉత్సవాలు 2026 నవంబర్7వరకుకొనసాగుతాయి. ఈ కార్యక్రమంలో ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, కేంద్ర సాంస్కృతిక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనా పాల్గొన్నారు.

# రష్యాలో అదృశ్యమైన భారతీయ విద్యార్థి. డ్యామ్ లో లభ్యం



**న్యూఢిల్లీ,నవంబర్ 07:**తమ బిడ్డలు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించి, మంచి జీతంతో బంగారు జీవితాన్ని అనుభవిస్తారనే కోటి ఆశలతో తల్లిదండ్రులు పిల్లలను విదేశీ చదువులను ప్రోత్సహిస్తున్నారు.లక్షల్లో అప్పులు చేసి,తమకు భారమైనా బిడ్డల సౌకర్యవంతమైన భవిష్యత్తు కోసం ఆ భారాన్ని గుండెల్లో దాచుకుని,చదివిస్తున్నారు.వృద్ధాప్యంలో తమను ఆదుకుంటారని గంపెడంత ఆశతో ఉండడం సహజమే.కానీ అనుకోని ఉపద్రవాలు, ప్రమాదాలతో వారు ఇక తమకు కనిపించలేరు అనే సత్యాన్ని తెలిసినప్పుడు ఆ బాధను భరించడం ఎవరికైనా కష్టమే.ఆ కడుపుకోత బాధ వర్ణనాతీతం.రష్యాలో ఉన్నత విద్య కోసం వెళ్లిన ఓ విద్యార్థి జీవితం విషాదాంతం అయ్యింది.డ్యామ్ లో లభ్యమైన మృతదేహం రష్యాలో చదివేందుకు అజిత్ సింగ్ చౌదరి(22) అనే యువకుడి మృతదేహం గురువారం ఓ డ్యామ్ లభ్యమైంది. ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాజస్థాన్ లోని అల్వార్ జిల్లా కఫన్వాడ గ్రామానికి చెందిన అజిత్ సింగ్, 2023లో ఎంబీబీఎస్ చదివేందుకు రష్యాలోని ఉఫా నగరంలో ఉన్న బష్కిర్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో చేరాడు. ఈ ఏడాది అక్టోబరు 19న ఉదయం 11 గంటల సమయంలోపాలు కొనుక్కొని వస్తానని చెప్పి హాస్టల్ నుంచి బయటకు వెళ్లాడు. అప్పటి నుంచి అతను తిరిగి రాలేదు. ఈ క్రమంలో గురువారం వైట్ నదికి సమీపంలో ఉన్న ఓ డ్యామ్ లో అజిత్ మృతదేహాన్నిఅధికారులు గుర్తించారు.19 రోజుల క్రితమే నది ఒడ్డున అతని బట్టలు, మొబైల్ ఫోన్,బూట్లులభించాయి.మృతదేహాన్ని అతని స్నేహితులు గుర్తించినట్లు ఆల్ ఇండియా మెడికల్ స్టూడెంట్స్ అసోసియేషన్ ధ్రువీకరించింది.అజిత్ మరణవార్తను రష్యాలోని భారత రాయబారి కార్యాలయం అతని కుటుంబ సభ్యులకు తెలియజేసింది దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన కేంద్ర మాజీ మంత్రి ఈ ఘటనపై కేంద్ర మాజీ మంత్రి జితేంద్ర సింగ్ అల్వాం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బుతో, ఎన్నో ఆశలతో కుటుంబం అజిత్ ను రష్యాకు పంపింది.అనుమానాస్పద పరిస్థితుల్లో ఒక ఆశాకిరణాన్నికోల్పోయాం అని ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, మృతదేహాన్ని త్వరగా భారత్ కు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ను కోరారు.అయితే ఈ ఘటనపై యూనివర్సిటీ యాజమాన్యం ఇప్పటివరకు ఎలాంటిఅధికారికవెలువడలేదు.

# రైతుల కోసం కోదండరెడ్డి రూ.4 కోట్ల స్థల దానం



**హైదరాబాద్,నవంబర్07:**తెలంగాణ వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి రైతుల పట్ల తన అపారమైన అభిమానాన్ని మరోసారి చాటుకున్నారు. యాచారంలో తనకున్న సుమారు రూ.4 కోట్ల విలువైన 2,000 గజాల స్థలాన్ని ప్రభుత్వానికి దానం చేశారు. రైతులు తమ పంటలను నిల్వ చేయడానికి,వ్యవసాయ పరికరాలను భద్రపరచడానికి ఈ భూమి ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.గురువారం నాడు కోదండరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి భూమికి సంబంధించిన గిఫ్ట్ డీడ్ పత్రాలను వ్యవసాయ శాఖ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యాచారం మండలంలోని రైతుల కోసం ఈ స్థలాన్ని ఉపయోగించాలనే ఉద్దేశంతో ప్రభుత్వానికి బహూకరిస్తున్నాను” అని అన్నారు.ఈ భూమి రిజిస్ట్రేషన్ ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో పూర్తయింది.రైతుల పట్ల ఆరాధనకు ప్రతీకగా కోదండరెడ్డి నిర్ణయం కోదండరెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది.ఆయన చేసిన ఈ విరాళం రైతులకు ఉపయోగపడేలా వినియోగించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఈ నిర్ణయం గురించి ముందుగానే తెలియజేశారని కోదండరెడ్డి వెల్లడించారు.అంతేకాదు,ఇటీవల హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో కూడా ఓ వృద్ధుడు తన కొడుకుతో విసిగిపోయి రూ.3 కోట్ల విలువైన భూమిని ప్రభుత్వానికి అప్పగించిన ఘటన వెలుగు చూసింది.ఇలాంటి సంఘటనలతో పాటు కోదండరెడ్డి చర్య సామాజిక చైతన్యానికి దారితీస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# విద్యుత్ సవరణ బిల్లుపై తెలంగాణలో చర్చలు



**హైదరాబాద్,నవంబర్07:**కంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన విద్యుత్ సవరణ బిల్లు ముసాయిదాపై తెలంగాణ రాష్ట్రం సవాలుతో కూడిన పరిస్థితిని ఎదుర్కొంటోంది.ఈ బిల్లుకు మద్దతివ్వాలా,లేక వ్యతిరేకించాలా అనే విషయంలో ప్రభుత్వం ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదని అధికారులు తెలిపారు.ఈ బిల్లులో ముఖ్యంగా డిస్కాం ప్రైవేటీకరణ, వ్యవసాయ మరియు గృహ వినియోగదారులకు ఇచ్చే సబ్సిడీల తగ్గింపు, విద్యుత్ సరఫరాలో పోటీని ప్రవేశపెట్టడం వంటి అంశాలు ఉన్నాయి.వీటిని రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగ సంఘాలు,రైతు సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.సంఘాల అభిప్రాయం ప్రకారం,ఈ బిల్లు అమలు అయితే ప్రభుత్వ డిస్కాం సంస్థలు నష్టపోయే అవకాశం ఉంది,విద్యుత్ బిల్లులు పెరిగే అవకాశం ఉంది,సబ్సిడీల తగ్గింపుతో రైతులు నష్టపోవచ్చు,గ్రామీణ విద్యుత్ సరఫరా ఖరీదైనదిగా మారే ప్రమాదం ఉంది.ట్రేడ్ యూనియన్లు మరియు ఉద్యోగ సంఘాలు ఇప్పటికే నిరసనలు ప్రకటించాయి.ప్రైవేటీకరణ పేరుతో ప్రజా ప్రయోజనాలు త్యాగం చేయకూడదు”అని వారు స్పష్టం చేస్తున్నారు.మరోవైపు,ప్రభుత్వం కూడా నిధుల కేటాయింపు,కేంద్రం నుంచి వచ్చే ఆర్థిక సహాయం,విద్యుత్ పంపిణీ వ్యవస్థలో సంస్కరణలు వంటి అంశాలను పరిశీలిస్తోంది.అందువల్ల నిర్ణయం ఆలస్యం అవుతోంది.కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకూ నవంబర్ 8లోగా తమ అభిప్రాయాలు సమర్పించాలని ఆదేశించింది.దీంతో తెలంగాణ ఎనర్జీ శాఖ,ఫైనాన్స్ శాఖలతో కలిసి సమగ్ర నివేదిక సిద్ధం చేస్తోంది.

# సైనస్ సమస్య ఉన్నవారికి కొన్ని చిట్కాలు..



**న్యూఢిల్లీ,నవంబర్ 07:**వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా చల్లని ఆహారాలను తీసుకున్నప్పుడు సైనస్ సమస్య ఉన్నవారికి తీవ్ర ఇబ్బందులు కలుగుతాయి.సైనస్ ఉంటే విపరీతమైన నొప్పి వస్తుంది. దీని వల్ల తీవ్రమైన అవస్థలను ఎదుర్కొంటారు.సైనస్ సమస్య ఉన్నవారు సహజంగానే వైద్యులు ఇచ్చే మందులను వాడుతారు.యాంటీ బయాటిక్స్‌తోపాటు నొప్పిని, కఫాన్ని తగ్గించే మందులను వాడుతారు.సైనస్ సమస్య వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. డస్ట్ అలర్జీ, రసాయనాలు లేదా ఇతర పదార్థాల వల్ల సైనస్ వస్తుంది.వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా చల్లని ద్రవాలను తాగినప్పుడు కూడా సైనస్)ను ఎదుర్కొంటారు.ఈ క్రమంలో నాసికా మార్గాలు,శ్వాస నాళాలు వాపులకు గురవుతాయి.దీంతో ఇన్‌ఫెక్షన్ వస్తుంది.గొంతులో,తలలో నొప్పి,ముఖం నొప్పి,ముక్కు, చెవులు,దంతాల్లో నొప్పిగా ఉండడం,జ్వరం,ముఖం వాపులకు గురవడం,ముక్కు దిబ్బడ,దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి.అయితే సైనస్ ఉన్నవారు డాక్టర్ల ఇచ్చే మందులను వాడడంతోపాటు పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల ఎంతగానో ఉపయోగం ఉంటుంది.సైనస్ ఉన్నవారు చల్లని ద్రవాలను తాగకూడదు.చల్లని వాతావరణంలో ఉన్నప్పుడు ముక్కు, చెవులు, తల భాగాలను కవర్ చేసేలా క్యాప్‌లను ధరించాలి.వేపుళ్లు,ఫాస్ట్ ఫుడ్,జంక్ ఫుడ్ తినకూడదు.విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాలను తింటుంటే ఉపశమనం లభిస్తుంది. విటమిన్ ఎ ఎక్కువగా క్యారెట్లు,యాపిల్స్,టమాటా,బ్రోకలీ,పాలు,నారింజ,అవకాడో, పనీర్ వంటి ఆహారాల్లో లభిస్తుంది.వీటిని తినడం వల్ల సైనస్ ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. అలాగే సైనస్ ఉన్నవారు ద్రవాహారాన్ని ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. శరీరంలో ద్రవాలను సమతుల్యంలో ఉండేలా చూసుకోవాలి.దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు.తలనొప్పి,సైనస్ రాకుండా అడ్డుకోవచ్చు.ఇక సైనస్ సమస్య ఉన్నవారు పుదీనా ఆకుల నీళ్లను ఆవిరి పడుతుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది.ఒక పాత్రలో బాగా మరుగుతున్న నీటిని తీసుకుని అందులో కొన్ని పుదీనా ఆకులను వేయాలి. అనంతరం దాని నుంచి వచ్చే ఆవిరిని బాగా పీల్చాలి.ఇలా రోజుకు 2 సార్లు చేస్తుంటే ఫలితం ఉంటుంది.ముక్కు శుభ్రం చేసుకోవడం: వెచ్చని ఉప్పునీటితో ముక్కును శుభ్రం చేసుకోవడం వల్ల సైనస్ మార్గాలు తెరుచుకుంటాయి.విశ్రాంతి తీసుకోవడం:విశ్రాంతి తీసుకోవడం వల్ల శరీరం ఇన్ఫెక్షన్‌తో పోరాడటానికి సహాయపడుతుంది. చికాకును నివారించడం:పొగాకు పొగ,పొడి గాలి, మరియు రసాయనాలను నివారించడం వల్ల సైనస్ చికాకు తగ్గుతుంది.వైద్యుని సలహాఓవర్‌దికౌంటర్ మందులు:అవసరాన్నిబట్టి,డాక్టర్ సలహా మేరకు ఓవర్‌దికౌంటర్ మందులు వాడవచ్చు.ముక్కు స్ప్రేలు:ముక్కు దిబ్బడకు ఉపశమనం కలిగించే మందులు డాక్టర్ సలహా మేరకు వాడవచ్చు.

## అమెరికా వ్యోమగామి శిక్షణకు ఎంపికైన ఏపీ అమ్మాయి



**విజయవాడ,నవంబర్07:** ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువతి కుంచాల కైవల్య రెడ్డి అంతరిక్ష రంగంలో అరుదైన విజయాన్ని సాధించింది. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన ఆమె,అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగే ప్రతిష్ఠాత్మక వ్యోమగామి శిక్షణ కార్యక్రమానికి ఎంపికయ్యారు.టైటాన్స్ స్పేస్‌ఇండస్ట్రీస్‌ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది దరఖాస్తు చేసుకోగా,కేవలం 150 మందిని మాత్రమే ఎంపిక చేశారు. వారిలో కైవల్య ఒకరిగా నిలవడం గర్వకారణం.నాలుగేళ్ల పాటు సాగే ఈ శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన తరువాత,ఎంపికైన వారు 2029లో అంతరిక్ష యాత్ర చేయనున్నారు.ఈ యాత్రలో వ్యోమగాములు భూమి నుంచి 300కిలోమీటర్ల ఎత్తులో ప్రయాణించి, 3 గంటలపాటు జీరో గ్రావిటీని అనుభవించనున్నారు.17 ఏళ్ల వయసులోనే కైవల్యకు నాసా మాజీ వ్యోమగాములు విలియం మెక్‌ఆర్థర్,బ్రెజిల్ తొలి వ్యోమగామి మార్కోస్ పోంటెస్ శిక్షణ ఇవ్వనున్నారు. కైవల్య తండ్రి శ్రీనివాసరెడ్డి నిడదవోలు మండలంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తుండగా, తల్లి విజయలక్ష్మి గృహిణి. చిన్నప్పటి నుంచే అంతరిక్షం,ఖగోళశాస్త్రంపై ఆసక్తి ఉన్న కైవల్య భవిష్యత్తులో ఆస్ట్రోఫిజిక్స్‌లో ఉన్నత విద్యను జర్మనీలో అభ్యసించాలని లక్ష్యంగా పెట్టుకుంది.17 ఏళ్ల వయసులోనే ఈ స్థాయికి చేరిన కైవల్య,2023లో నాసా ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రామ్’లో కూడా పాల్గొని అమెరికాలో శిక్షణ పొందింది.ఆమెపట్టుదల,కృషిభవిష్యత్తులోభారత అంతరిక్ష చరిత్రలో కొత్త అధ్యాయం రాసే అవకాశం ఉందని పలువురు అభినందిస్తున్నారు.

## అద్దెకు తాతా..బామ్మా.. సర్వీసు

ఆధునిక జీవనశైలిలో ఉమ్మడి కుటుంబాలవ్యవస్థ క్రమంగా అంతరించిపోతోంది.తల్లిదండ్రులు ఉద్యోగాల కారణంగా వేరే నగరాల్లో స్థిరపడటం వల్ల,పిల్లలకు తాతయ్యలు–బామ్మల మమకారం దూరమవుతోంది.ఈ మార్పుతో వృద్ధులుఒంటరితనాన్ని ఎదుర్కొంటుండగా,పిల్లలు ప్రేమ, అనుబంధాల విలువలను కోల్పోతున్నారు.వృద్ధులపట్ల గౌరవం ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని,ఆగ్రాలోని రామ్‌లాల్ వృద్ధాశ్రమం అద్దెకు తాతయ్య–బామ్మ”అనే వినూత్న సేవను ప్రారంభించింది.ఈ సర్వీసు ద్వారా వృద్ధులకు ఒక కుటుంబ వాతావరణంలో ఉండే అవకాశం లభిస్తుండగా,చిన్నారులు పెద్దల సాన్నిధ్యాన్ని అనుభవిస్తున్నారు.ఆశ్రమ నిర్వాహకుల ప్రకారం,ఈ కార్యక్రమం జపాన్‌లోని రెంట్ ఎ గ్రాండ్ పేరెంట్”సిస్టమ్ నుంచి ప్రేరణ పొందిందట.వృద్ధాశ్రమంఈకార్యక్రమాన్నివిస్తరించి,సమాజంలో వృద్ధులపట్లగౌరవం,పిల్లలలో అనుబంధ భావన పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది.




## బంగారాన్ని పోలీసులకి అప్పగించిన ఆటోడ్రైవర్



**నంద్యాల,నవంబర్07:**బంగారాన్ని పోలీసులకి అప్పగించి నిజాయితి చాటుకున్న ఆటోడ్రైవర్ఈ రోజుల్లో బంగారం ధరలు ఆకాశాన్నితాకుతున్నాయి.తులం బంగారం కొనాలంటే లక్షలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి.అలాంటి రోజుల్లో ఎవరికైనా బంగారం దొరికితే దాచుకోవడమే సాధారణంగా జరుగుతుంది.కానీ,ఆ దారికి భిన్నంగా ప్రవర్తించి నిజాయితీకి నిదర్శనంగా నిలిచాడు ఓ ఆటోడ్రైవర్.12 తులాల బంగారం ఉన్న సూట్‌కేస్ నంద్యాల జిల్లాకు చెందిన లక్ష్మీబాయి,సూర్యనారాయణ,ఉమేష్అనే ముగ్గురువ్యక్తులు అనంతపురానికిప్రయాణమయ్యారు. ఉదయం 11 గంటల సమయంలో ఆటోలో ప్రయాణం పూర్తిచేసి దిగిపోయిన తర్వాత వారు తీసుకెళ్లిన 12 తులాల బంగారం ఉన్న సూట్‌కేస్‌ను అక్కడే మరిచిపోయారు. నిజాయితీతో పోలీసులకు బంగారం అప్పగించిన డ్రైవర్ ఆ ఆటో నడిపిన చంద్రశేఖర్ కొద్ది సేపటికే సూట్‌కేస్ ఆటోలో మిగిలిపోయిందని గమనించాడు.దానిని తెరిచి చూడగా అందులో విలువైన బంగారు ఆభరణాలు ఉన్నాయని తెలుసుకున్నాడు.వెంటనే అతను ఆసూట్‌కేస్‌ను యజమానులకు ఇవ్వడానికి ప్రయత్నించాడు,కానీ వారు కనిపించకపోవడంతో పోలీసుల వద్దకు వెళ్లి బంగారం అప్పగించాడు.పోలీసులు తక్షణమే విచారణ చేపట్టి ఆ బంగారం ఎవరిదో గుర్తించి, యజమానులకు 12 తులాల బంగారం తిరిగి అందజేశారు.తమ బంగారం సురక్షితంగా తిరిగి దొరకడంతో ఆకుటుంబం ఆనందంతోఉప్పొంగి, ఆటోడ్రైవర్ చంద్రశేఖర్‌కు కృతజ్ఞతగా 10,000 నగదు బహుమతిగా ఇచ్చి సత్కరించారు.

## విద్యార్థులకు ఇకపై ఫ్రీ ఇంటర్నెట్ సేవలు



**హైదరాబాద్,నవంబర్07:**తెలంగాణ రాష్ట్రంలో డిజిటల్ విద్యా విధానాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించింది.ఈ మేరకు ప్రభుత్వరంగ సంస్థలైన బీఎస్ఎన్ఎల్ మరియు టీఫైబర్‌తో పాఠశాల విద్యాశాఖ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు.ఈ నిర్ణయంతో సర్కారీ బడుల్లో చదువుతున్న విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్య మరింత అందుబాటులోకి రానుంది.రెండు దశల్లో 22 వేలకు పైగా పాఠశాలలకు కనెక్షన్లు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 26,887 ప్రభుత్వ విద్యా సంస్థలు ఉండగా, వాటిలో కంప్యూటర్లు అందుబాటులో ఉన్న 22,730 పాఠశాలలకు ఇంటర్నెట్ కనెక్షన్లు ఇవ్వాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రక్రియను రెండు దశల్లో పూర్తి చేయనున్నారు.మొదటివిడత:10,342పాఠశాలలకు కనెక్షన్లు ఇస్తారు.ఇందులో5,342 స్కూళ్లకు బీఎస్ఎన్ఎల్, మిగిలిన 5,000 స్కూళ్లకు టీ ఫైబర్ సేవలను అందిస్తాయి. బీఎస్ఎన్ఎల్ ఇప్పటికే వెయ్యి పాఠశాలల్లో కనెక్షన్ల ఏర్పాటును పూర్తి చేసింది.రెండో విడత: మిగిలిన 12,388 పాఠశాలలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తారు. ఇందులో 9,404పాఠశాలలకు బీఎస్ఎన్ఎల్,2 984 పాఠశాలలకు టీఫైబర్ కనెక్షన్లు ఇస్తాయి. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను సమగ్ర శిక్షా అభియాన్ ద్వారా ప్రభుత్వం ఆయా సంస్థలకు చెల్లించనుంది.ఉపాధ్యాయుల నియామకం,తాత్కాలిక ఏర్పాటు వాస్తవానికి, 202526 విద్యా సంవత్సరం నుంచే పలు ఫౌండేషన్ల సహకారంతో డిజిటల్ తరగతులు ప్రారంభమైనప్పటికీ, ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడంతో అవి పూర్తిస్థాయిలో విద్యార్థులకు చేరలేదు.ఈ సమస్యను అధిగమించేందుకే ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకుంది. ప్రత్యామ్నాయం:కనెక్షన్ల ఏర్పాటులో జాప్యంజరిగితే,ప్రత్యామ్నాయంగా ప్రైవేటు కనెక్షన్లు తీసుకునేందుకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకువెసులుబాటు కల్పించారు.ఇందుకు అయ్యే ఖర్చును స్కూల్ గ్రాంట్ల నుంచి వినియోగించుకోవాలని ఉన్నతాధికారులు సూచించారు.కొత్త నియామకాలు: ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ టీచర్ల నియామకానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా, ఇప్పుడు ఇంటర్నెట్ సౌకర్యం కూడా తోడవడంతో డిజిటల్ విద్యకు కొత్త ఊపు వస్తుందని అధికారులు భావిస్తున్నారు.డిజిటల్ అక్షరాస్యత: ఇంటర్నెట్‌ను ఉపయోగించడం వల్ల విద్యార్థులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను నావిగేట్ చేయడానికి, సమాచారాన్ని అంచనా వేయడానికి మరియు డిజిటల్ సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించడానికి అవసరమైన డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవచ్చు. సమర్థవంతమైన హోంవర్క్:విద్యార్థులు పరిశోధన నిర్వహించి సమాచారాన్ని తక్షణమేపొందవచ్చు, హోంవర్క్ ప్రక్రియను సులభతరం చేయవచ్చు. చర్చలలో పాల్గొనడం సులభం చేస్తుంది.



## 'చికిరి చికిరి' పాట విడుదల

**టాలీవుడ్,నవంబర్05:** టాలీవుడ్ అగ్ర నటుడు రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీచిత్రం పెద్దిసినిమా పై ప్రేక్షకుల్లో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.ఈ చిత్రానికి ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నాడు.సంగీత మాంత్రికుడు ఏ.ఆర్.రెహమాన్ స్వరపరచుతున్న సంగీతం ఇప్పటికే చర్చనీయాంశమైంది.ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.ఈ మూవీలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్,మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు శర్మ,జగపతి బాబు వంటి స్టార్లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఫస్ట్ లుక్ పోస్టర్లు,గ్లింప్స్ ఈ చిత్రంపై భారీ అంచనాలు పెంచేశాయి.పీరియాడికల్ విలేజ్ స్పోర్ట్స్ రివేంజ్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో రామ్ చరణ్ పూర్తిగా మాస్ లుక్‌లో కనిపిస్తున్నాడు.వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ సందర్భంగా ఇప్పటినుంచే ప్రమోషన్స్ షురూ చేసింది చిత్రయూనిట్.ఇందులో భాగంగాపెద్ది చిత్రానికి సంబంధించి ఫస్ట్ సింగిల్ విడుదలైంది.చికిరి చికిరి అంటూ సాగే ఈ పాటలో రామ్‌చరణ్ డ్యాన్స్, గ్రేస్, ఎనర్జీ నెక్స్ట్ లెవల్‌లో ఉన్నాయి.అలాగే జాన్వీ కపూర్ మరోసారి తన




అందాలతో మెస్మరైజ్ చేస్తోంది.జానీ మాస్టర్ ఈ పాటకి కొరియోగ్రఫీ చేసినట్లు తెలుస్తోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ కంపోజ్ చేసిన ఈ పాటను బాలీవుడ్ సింగర్ మోహిత్ చౌహాన్ ఆలపించగా లిరిసిస్ట్ బాలాజీ తెలుగు లిరిక్స్ రాశారు.

## ఎస్.ఎస్.ఎమ్.బి 29 లో కుంభ పాత్రలో పృథ్వీరాజ్




**టాలీవుడ్,నవంబర్07:**టాలీవుడ్ నుంచి హాలీవుడ్ వరకు సినీ ప్రేక్షకులందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 29.దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి,సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో వస్తోన్న ఈసినిమా తెలుగు సినీపరిశ్రమలోనే కాకుండా ప్రపంచ సినీ రంగంలోనూ కొత్త పేజీని తెరవబోతోందని అంచనాలు ఉన్నాయి.బాహుబలి,ఆర్‌ఆర్‌ఆర్ వంటి సినిమాలతో ప్రపంచ స్థాయిలో తెలుగు సినిమాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిన రాజమౌళి,ఈసారి గ్లోబల్ అడ్వెంచర్ యాక్షన్ జోనర్‌లో మరో అద్భుతాన్ని సృష్టించడానికి సిద్ధమవుతున్నారు.ఇప్పటివరకు మహేశ్‌బాబు ఎప్పుడు కనిపించని విధంగా సాహసాలు, ప్రయాణాలు,హ్యూమన్ ఎమోషన్‌ని తట్టిలేపే అంశాలతో కూడిన కథతో ఈ చిత్రం తెరకెక్కుతోంది.ఈ చిత్రంలో గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా,మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.తాజాగా 29లో పృథ్వీరాజ్ పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ని రాజమౌళి రివీల్ చేశారు. పోస్టర్‌లో ఆయన కుంభ అనే పాత్రలో కనిపించనున్నట్లు ప్రకటించారు.ఫస్ట్ షాట్ తీసిన వెంటనే పృథ్వీ దగ్గరికి వెళ్లి. నేను చూసిన అత్యంత గొప్ప నటుల్లో నువ్వు ఒకరు అని చెప్పాను.

## విజయ్ దేవరకొండ-రష్మిక మందన్నా జంట మళ్లీ ట్రెండ్



**టాలీవుడ్,నవంబర్06:**ఒకప్పుడు దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన రోజా,మరోసారి సినీరంగంలోకి రీఎంట్రీ ఇవ్వబోతున్నారని సమాచారం.తెలుగు,తమిళ్ రెండు భాషల్లోనూ సమానంగా సత్తా చాటిన రోజా,90వ దశకంలో టాప్ హీరోయిన్‌గా నిలిచింది.అనేక హిట్ సినిమాలతో తనదైన ముద్ర వేసిన ఈ అందాల నటి, రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తర్వాత సినీ కెరీర్‌కి గుడ్‌బై చెప్పింది.తరువాత జబర్దస్త్ టీవీ షో ద్వారా ప్రేక్షకులకి దగ్గరగా ఉన్న రోజా,మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ షోను కూడా వదిలేసింది.దీంతో ఆమె ఇక మళ్లీ సినిమాలు చేయరని అందరూ భావించారు. ఇప్పటికే పలు టీవీ షోలలో జడ్జిగా,గెస్ట్‌గా హాజరవుతూ రీఎంట్రీ ఇచ్చిన రోజా ఇప్పుడు సినిమా రంగంలోకి కూడా తిరిగి అడుగుపెట్టబోతోంది.తాజాగా తమిళ సినీ పరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థ సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై డీ.డి.బాలచంద్రన్ దర్శకత్వంలో లెనిన్ పాండ్యన్ సినిమా రూపొందుతోంది.ఈ చిత్రంలో రోజా కీలక పాత్రలో నటిస్తోంది. రోజా రీఎంట్రీ సందర్భంగా నటి ఖుష్బూ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు

## "జటాధర" మూవీ రివ్యూ




**టాలీవుడ్,నవంబర్07:**లంకె బిందెలు..ఈ మాట తెలియని వాళ్లు ఎవరూ ఉండరు.ఎందుకంటే తరచుగా వార్తల్లో ఈ పదం వినిపిస్తూనే ఉంటుంది.లంకె బిందెల కోసం పూజలు,బలులు చేస్తున్న ముఠా అరెస్ట్,లంకె బిందెలు ఉన్నాయని మోసం చేసిన దొంగ స్వాములు అంటూ వింటూనే ఉంటాం.అయితే ఎన్ని వార్తలు వచ్చినా,ఎంత టెక్నాలజీ పెరిగినా ఇప్పటికీ లంకె బిందెలు అనే మాట పెరుగుతూనే ఉంది కానీ తగ్గట్లేదు.దీనికి కారణం లేకపోలేదు.రాజులు,చక్రవర్తుల కాలంలో మన దేశంలో బంగారం,నాణేలు,వజ్రాలు, వైడుర్యాలకి ఏమాత్రం కొదవ లేదు.కానీ ఎక్కడ సంపద ఉంటుందో అక్కడే దోపిడి కూడా ఉంటుంది.బందిపోట్లు,గజ దొంగల నుంచి తమ సంపదని కాపాడుకోవడం కోసం పూర్వం తమ బంగారాన్ని లంకె బిందెల్లో నింపి వాటిని భూమిలో భద్రపరిచేవారు.అయితే కొన్నాళ్లకి లంకె బిందెల్ని కూడా దొంగలు తవ్వి తీసుకుపోయేవాళ్లు.ఇలాంటి జానర్లో వచ్చిన సినిమా ఏ జటాధర,ఈ శుక్రవారం జటాధర థియేటర్లలోకి వచ్చింది. మరి అందరూ అనుకున్నట్టు ఈ సినిమా మెప్పించేలా ఉందా?నొప్పించేలా ఉందా? తెలుసుకునే ముందు కథలోకి వెళ్లాలి.శివ(సుధీర్‌బాబు) ఓ ఘోస్ట్ హంటర్.దెయ్యాలను వెతకడం అతని హాబీ.అయితే అతనికి దెయ్యాలపై నమ్మకం ఉండదు.దెయ్యాలను వెతికి,దెయ్యం అనేది ఓ భ్రమ మాత్రమే అని సమాజాన్ని ఒప్పించడం అతని లక్ష్యం.ఇందుకోసం ప్రయత్నాలు చేస్తూ ఉంటాడు.శిధిలావస్థలో ఉన్న ప్రదేశాలను,దెయ్యాలు ఉన్నాయి అని అందరూ నమ్మే చోట్లకూ అతని అర్ధరాత్రులు వెళ్లి వెతుకూ ఉంటాడు.ఎక్కడా అతనికి దెయ్యాల జాడ కనిపించదు.అయితే.శివకు ప్రతి రాత్రీ ఓ కల వస్తుంటుంది.ఆ కలలో ఓ పిల్లాడ్ని ఓ తల్లి చంపేస్తున్నట్టు కనిపిస్తూ ఉంటుంది.ఒకానొక సందర్భంలో కలలో కనిపించిన పిల్లాడి ఫొటో అతని ఇంట్లోనే కనిపిస్తుంది.ఆ పిల్లాడెవరు? అని తల్లి దండ్రుల్ని నిలదీస్తాడు శివ. ఆ పిల్లాడు తానేనని అమ్మానాన్నల ద్వారా తెలుసుకుంటాడు.

## శ్రీచరణికి రూ. 2.5 కోట్లు, గ్రూప్1 ఉద్యోగం ఇచ్చిన ఏపీ సర్కార్

>> నేరుగా సీఎం క్యాంప్ కార్యాలయానికి రాగా.ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు.ఆ తర్వాత సీఎం చంద్రబాబు నాయుడిని శ్రీచరణి,మిథాలీ రాజ్ కలిసారు.ఈ సందర్భంగా శ్రీచరణిని చంద్రబాబు అభినందించారు.ఆమె ప్రదర్శనను ప్రత్యేకంగా కొనియాడిన చంద్రబాబు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీచరణి మాట్లాడుతూ.ప్రపంచకప్ గెలిచిన తర్వాత దేశ ప్రజలు,ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రజలు చూపిస్తున్న అభిమానానికి చాలా సంతోషంగా ఉందని తెలిపారు.తన కుటుంబం అందించిన ప్రోత్సాహమే తనను ఈ స్థాయికి తీసుకొచ్చిందని,ముఖ్యంగా తన మామ తనను క్రికెట్ ఆడేందుకు ఎంతగానో ప్రోత్సహించారని గుర్తుచేసుకున్నారు.భవిష్యత్తులో మరిన్ని లక్ష్యాలు ఉన్నాయని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఆధ్వర్యంలో శిక్షణ పొందాననిచెప్పారు.ఈ విజయం మొదటి అడుగుమాత్రమేనని,భవిష్యత్తులో



మరిన్ని లక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీని కలిసినప్పుడు ఆయన భవిష్యత్ కార్యాచరణపై విలువైన సలహాలు ఇచ్చారని పేర్కొన్నారు.ఇక,ఇవాళ సాయంత్రం కడపలో ఏసీఏ,కడప జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీచరణికి భారీ సన్మాన కార్యక్రమం,ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## బాలీవుడ్ నటి సులక్షణ ఇకలేరు



**బాలీవుడ్,నవంబర్07:**బాలీవుడ్ సినీ పరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది.ప్రముఖ నటి,గాయని సులక్షణా పండిట్ ఇక లేరు.ఆమె గుండెపోటుతో కన్నుమూశారు.71 ఏళ్ల సులక్షణా పండిట్ ముంబైలో నిన్న రాత్రి తుదిశ్వాస విడిచారు.ఈ విషయం ఆమె సోదరుడు,ప్రముఖ సంగీత దర్శకుడు లలిత్ పండిట్ (జతిన్‌లలిత్ ద్వయం) అధికారికంగా ప్రకటించారు.ఇవాళే ఆమె అంత్యక్రియలు నిర్వహిస్తాం"అని లలిత్ తెలిపారు.సులక్షణా పండిట్ కుటుంబం స్వతహాగా సంగీత వారసత్వం కలిగినది.ఛత్తీస్‌గఢ్‌లోని ఒక ప్రముఖ సంగీత కుటుంబంలో ఆమె జన్మించారు.ఆమె తండ్రి ప్రసిద్ధ సంగీత విద్వాంసుడు. సోదరులు ఉధయ్ పండిట్, జతిన్ పండిట్,లలిత్ పండిట్-అందరూ సంగీత రంగంలో పేరుప్రఖ్యాతులు సంపాదించారు. చిన్ననాటి నుంచే సంగీతంపై ఆసక్తి చూపిన సులక్షణా,తనసువర్ణ స్వరంతో బాలీవుడ్‌లో అడుగుపెట్టారు.1970లలో ఆమెగాత్రంప్రతీసంగీతప్రియుడి హృదయాన్ని తాకింది. తన మధురమైన స్వరంతో అనేక హిట్ పాటలను అందించారు.సంకల్ప్ సినిమాలో పాడిన పాటకు గాను ఆమెకు ఫిలింఫేర్ అవార్డు లభించింది.ఆ పాట ఆమె కెరీర్‌లో మైలురాయిగా నిలిచింది.ఆ తరువాత వరుసగా అనేక సినిమాలకు గాయనిగా సేవలందించారు. లతా మంగేష్కర్,ఆశా భోస్లే వంటి దిగ్గజ గాయకులతో కలిసి పాడి తన ప్రతిభను చాటారు.

## ది గర్ల్ ఫ్రెండ్ రివ్యూ




**టాలీవుడ్,నవంబర్07:**ప్రేమ అనేది మాటల్లో చెప్పలేని భావన. కొన్ని అనుభవాలు ఎదురైనప్పుడే దాని లోతు, గాఢత అర్థమవుతుంది.జీవితంలో ఎన్నో ఫీలింగ్స్ మనసును తాకినా వాటిని వివరించలేక మనసులో బాధ,నిశ్శబ్దం ప్రేమకథల్లో తరచూ కనిపిస్తాయి.అలాంటి మౌన ప్రేమ,మనోవేదన,ఆత్మాభిమానానికి ప్రతీకగా నిలుస్తుంది ది గర్ల్ ఫ్రెండ్ సినిమా.మరి ఈ సినిమా ఎలా ఉందో రివ్యూ లో తెలుసుకుందాం.కథ ఈ సినిమా ఒక యువతి భూమాదేవి జీవితంలోని బాధాకరమైన భాగాన్ని చూపిస్తుంది.టాక్సిక్ రిలేషన్‌షిప్ లో చిక్కుకుని దాన్నుంచి బయటపడలేక కృంగిపోయిన ఒక అమ్మాయి ప్రయాణం ఈ కథలో ప్రాధాన్యం పొందింది. తనని తానుగా అంగీకరించని బంధం నుంచి బయటపడటానికి చేసిన పోరాటమే ఈ సినిమా సారాంశం.భూమాదేవి (రష్మిక).పురుడుపోసుకోగానే తల్లిని పోగొట్టుకున్నందుకు ఆమెకి ఆ పేరు.తల్లిలేని బిడ్డ కావడంతో గారాబంగా పెంచుతాడు తండ్రి రావు రమేష్.థియేటర్ ఆర్ట్స్,లిటరేచర్‌పై ఉన్న మక్కువతో రామలింగయ్య ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఎంఏ లిటరేచర్ జాయిన్ అవుతుంది.భూమాదేవి. చదువు తప్ప వేరే ధ్యాస లేని భూమాదేవి.అనూహ్య పరిస్థితుల్లో అదే కాలేజ్‌లో చదివే విక్రమ్ (దీక్షిత్ శెట్టి)కంటపడుతుంది.తొలిచూపులోనే భూమాని ఇష్టపడతాడువిక్రమ్.భూమా ఇష్టపడాల్సి వస్తుంది.ఒక ముద్దుతో మొదలైన వారి ప్రేమ..హద్దులు దాటేసరికి విక్రమ్‌లోని జెలసీ భూమాదేవి స్వేచ్ఛను హరించే స్థాయికి చేరుకుంటుంది.అతనిలోని అహంకారం, అనుమానం, హింసాత్మక ప్రవర్తన నుంచి బయటపడటానికి భూమాదేవి పడిన సంఘర్షణే మిగిలిన కథ.

## రూ.1,772 కోట్ల భారీ పెట్టుబడితో కంప్యూటర్ కేంద్రం

**విజయవాడ,నవంబర్07:**ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన టెక్నాలజీ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఆంధ్రప్రదేశ్‌లో తన కార్యకలాపాలను విస్తరిస్తూ రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చింది. సుమారు రూ.1,772.08 కోట్ల విలువైన పెట్టుబడితో అమరావతిలో అత్యాధునికమైన క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రతిపాదించింది.ఈ కీలక నిర్ణయం అమరావతిని దేశంలోనే మొట్టమొదటి ˇక్వాంటమ్ వ్యాలీగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి భారీ ప్రోత్సాహాన్నిచ్చింది.ఈ ప్రాజెక్టులో భాగంగా, మైక్రోసాఫ్ట్ అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 1,200 క్యూబిట్ల (50 లాజికల్ క్యూబిట్స్) సామర్థ్యం గల ఓ శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్‌ను స్థాపించనుంది.ఈ కంప్యూటర్ కోసం క్వాంటమ్ వ్యాలీ భవనాన్ని ఆనుకుని ఉన్న 4 వేల చదరపు అడుగుల ప్రత్యేక నిర్మాణాన్ని ఉపయోగించనున్నారు.ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అవసరాల నిమిత్తం రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ఇప్పటికే 50 ఎకరాల భూమిని కేటాయించింది.అమరావతి క్వాంటమ్ వ్యాలీ: టెక్ దిగ్గజాల కూడలి మైక్రోసాఫ్ట్ రాకతో అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు మరింత వేగవంతం కానుంది. ఇప్పటికే ఇతర అంతర్జాతీయ టెక్ దిగ్గజాలు కూడా ఈ వ్యాలీలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపాయి:ఐబీఎం: 133 క్యూబిట్ సామర్థ్యం గల క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఐబీఎం సంస్థ టీసీఎస్ మరియు ఎల్ టీతో కలిసి దేశంలోనే తొలి ఫుల్‌స్టాక్ క్వాంటమ్ వ్యాలీ టెక్ పార్క్ నిర్మాణానికి సహాయం చేస్తోంది.ఫుజిట్సు(జపాన్):64 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌తో పాటు,ఒక ఫ్యాబ్రికేషన్ ఫెసిలిటీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలను సమర్పించింది.ప్రభుత్వ దీర్ఘకాలిక లక్ష్యం:1 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాష్ట్ర ప్రభుత్వం అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిక్లరేషన్ ను సిద్ధం చేసింది.ఈ వ్యాలీ ద్వారా 2029 జనవరి 1 నాటికి క్వాంటమ్ రంగంలో 1 బిలియన్ డాలర్ల (సుమారు రూ.8,300 కోట్లు) పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. దీని ముఖ్య ఉద్దేశం సిలికాన్ వ్యాలీ తరహాలో అమరావతిని అత్యాధునిక ఆవిష్కరణలు,




పరిశోధనలకు కేంద్రంగా మార్చడం.కార్యకలాపాల ప్రారంభం: క్వాంటమ్ వ్యాలీ టెక్‌పార్క్ 2026 జనవరి1 నాటికికార్యకలాపాలు ప్రారంభించనుంది. మౌలిక సదుపాయాలు: భవిష్యత్తులో పరిశోధనల కోసం దశలవారీగా 90 లక్షల చదరపు అడుగుల మౌలిక సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వం ప్రణాళిక వేసింది.గ్లోబల్ ప్రాముఖ్యత: క్వాంటమ్ టెక్నాలజీ ప్రాముఖ్యతను గుర్తిస్తూ, ఐక్యరాజ్యసమితి 2025ను అంతర్జాతీయ క్వాంటమ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంవత్సరం గా ప్రకటించింది.2030 నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రపంచ గతిని మార్చే వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీగా మారుతుందని నిపుణులు భావిస్తున్నారు.విట్ ఆవరణలో మరో క్వాంట్ కంప్యూటర్అమరావతిలోని విట్ యూనివర్సిటీలో కూడా క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. బెంగళూరుకు చెందిన క్యూపై ఏఐ సంస్థ అభివృద్ధి చేసిన చిన్న క్వాంటమ్ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. దాని కోసం అయ్యే సుమారు రూ.6 కోట్ల ఖర్చును విట్ స్వయంగా భరిస్తుంది. ఈ ప్రాజెక్టుకు అద్దె లేదా వినియోగ ఛార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రాన్ని డీప్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి భవిష్యత్ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా నిలబెట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఈ క్రమంలో అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు కీలక మలుపు కానుంది. క్వాంటమ్ వ్యాలీ ద్వారా సైంటిఫిక్ రీసెర్చ్‌కు కొత్త అవకాశాలు, స్టార్టప్‌లకు ఆధునిక టెక్నాలజీ యాక్సెస్, పరిశ్రమలకు పోటీ శక్తికి పెంపొందించడంతో పాటు, ప్రపంచ టెక్నాలజీ మ్యాప్‌లో అమరావతి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.

## షమీకి సుప్రీంకోర్టు నోటీసులు

**న్యూఢిల్లీ,నవంబర్ 07:**టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ,ఆయన భార్య హసీన్ జహాన్ మధ్య కొనసాగుతున్న భరణం వివాదం మరోసారి దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.ఈ దంపతుల మధ్య ఉన్న వ్యక్తిగత విభేదాలు గతంలో అనేకసార్లు వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే.తాజాగా హసీన్ జహాన్, భరణం మొత్తాన్ని పెంచాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఈ వ్యవహారం మళ్లీ హాట్ టాపిక్ అయింది.భరణం మొత్తాన్ని పెంచాలని కోరుతూ హసీన్ జహాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది.ఈ పిటిషన్‌కు సంబంధించి మహ్మద్ షమీతో పాటు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి కూడా సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.నాలుగు వారాల్లోగా దీనిపై స్పందన తెలియజేయాలని ఆదేశించింది.గతంలో కలకత్తా హైకోర్టు,హసీన్ జహాన్‌కు నెలకు రూ.1.5 లక్షలు,వారి కుమార్తె సంరక్షణ కోసం రూ.2.5 లక్షలు భరణంగా చెల్లించాలని షమీని ఆదేశించింది.అయితే,ఈ మొత్తం తమ అవసరాలకు సరిపోవడం లేదని, భరణాన్ని మరింత పెంచాలని కోరుతూ హసీన్ జహాన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.ఆమె పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, తాజాగా ఈ నోటీసులు జారీ చేసింది.నాలుగు వారాల తర్వాత ఈ కేసుపై తదుపరి విచారణ జరగనుంది.మహ్మద్ షమీ,హసీన్ జహాన్‌ల మధ్య 2018 నుంచి వ్యక్తిగత, న్యాయపరమైన వివాదాలు నడుస్తున్న విషయం తెలిసిందే.అప్పట్లో షమీపై మ్యాచ్ ఫిక్సింగ్,గృహ హింస,వరకట్న వేధింపుల వంటి తీవ్రమైన ఆరోపణలు చేస్తూ హసీన్ జహాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ ఆరోపణలతో షమీపై క్రిమినల్ కేసు కూడా నమోదైంది.అయితే,మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల నుంచి బీసీసీఐ అతనికి క్లీన్ చిట్ ఇచ్చినప్పటికీ,వారి మధ్య వ్యక్తిగత వివాదాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి.గతంలో తన వివాహం గురించి అడిగినప్పుడు షమీ స్పందిస్తూ..గడిచిపోయిన దాని గురించి నేను చింతించను.ఎవరినీ నిందించాలని అనుకోవడం లేదు. నా పూర్తి దృష్టి నా క్రికెట్‌పైనే ఉంటుంది. నాకు ఈ వివాదాలు వద్దు" అని వ్యాఖ్యానించాడు.తాజా సుప్రీంకోర్టు నోటీసులతో వీరి వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది.